PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 268 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- సోమవారం 23 సెప్టెంబర్ 2024

## 4నెలలు, 4500 ఫోన్లు ట్యాప్




## బిఆర్ఎస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి:హరీశ్‌రావు




# కష్ట పడ్డోళ్లకే పదవులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డులు ఇవ్వబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో ఇ క నుంచి ఎక్కడినుంచైనా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. మాదాపూర్‌లో ఆదివారం సాయంత్రం ట్రైడెంట్ హోటల్లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజులలో రూ.18వేల కోట్ల రుణమాఫీ చేయలేదని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రైతును రుణ విముక్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్మన్నారు. అయితే అధికారం కోల్పోయిన అసహనంతో ప్రతిపక్షం ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్ గాంధీ బలమైన ఆలోచన అని ఆయన ఆలోచన మేరకే బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కచ్చితంగా జనాభా సేకరణ చేయాల్సిందేని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సా ధించి అధికారంలోకి వచ్చామని అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో కూడా మంచి ఫలితాలు సాధించామని అన్నారు. గడిచిన 9 నెలల్లో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక నుంచి ఇంచార్జీ మంత్రులు వారానికి రెండు రోజులు జిల్లాల్లో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం పిలుపునిచ్చారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లానని అన్నారు. ప్రజల్లో ఉన్న వారికే డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షునికి సూచిస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీ అనుబంధ విభాగాలలో పని చేస్తున్నవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసే వారికి భవిష్యత్‌లో కూడా అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత రెడ్డి హామీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షునిగా మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నియమపించడం పట్ల పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్యేలు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణుదాసు, విశ్వనాథ్‌తో పాటు పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.




## గిన్నీస్ అవార్డు అందుకున్న చిరంజీవి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పాడు చిరంజీవి. ఈ మేరకు నేడు జరిగిన ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి Most Prolific Film Star అవార్డును అందుకున్నాడు.మరోసారి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడు. 150 కి పైగా సినిమాల్లో నటించి వందలాది ఐకానిక్ సాంగ్స్ లో తన మెస్మరైజింగ్ డ్యాన్సలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్. చిరంజీవి 46 ఏండ్ల సినీ కెరీర్‌లో 156 సినిమాలు, 537 పాటలు, 24వేల డ్యాన్సింగ్ మూమెంట్స్ తో అరుదైన నటుడిగా రికార్డు నమోదు చేశాడు.



## ప్రధాని మోడీ నా మీద కుట్ర పన్నారు: అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రధాని నరేంద్ర మోడీ తనను అవినీతిపరుడిగా నిరూపించేందుకు కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ లో ఆదివారం 'జనతాకీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆయన ఈ విషయం తెలిపారు.'ప్రధాని మోడీ నన్ను, మనీశ్ సిసోడియాను అవినీతిపరులుగా నిరూపించేందుకు కుట్రపన్నారు. ఆప్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. నాకు అధికార దాహం లేనందువల్లే పదవికి రాజీనామా చేశా. రాజకీయాల్లో వచ్చింది డబ్బు సంపాదించడానికి కాదు, దేశ రాజకీయాలను మార్చేందుకు" అన్నారు.

# అమృత్‌లో అవినీతి లేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం

- మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్
- అమృత్ పథకం టెండర్లలో స్కాం నిజమే
- సీవీసీ లేదంటే హైకోర్టు సీజే దగ్గరికి వెళ్దాం
- ఫైళ్లు ముందుపెట్టి విచారణను కోరుదాం
- తేదీ, సమయం నువ్వే నిర్ణయించి చెప్పు
- మంత్రి పొంగులేటికి కేటీఆర్ ప్రతిసవాల్
- సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ వెన్నుపోటు
- 16% వాటా పంచి 33 శాతమని మోసం
- కాంగ్రెస్‌పై మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**అమృత్ టెండర్ల అవినీతిలో సిఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాల్సి ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్పష్టం చేశారు. అమృత్ టెం డర్ల అంశంపై సిట్టింగ్ జడ్జితో లేదా సివిసితో విచారణకు సిద్ధమా అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. ఈ వ్యవహారంలో మంత్రి పొంగులేటికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సిజె దగ్గరకు వె ళ్దామని, అన్ని డాక్యుమెంట్లు సిజె ముందు ఉంచి సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించమని కోరదామని అన్నారు. సిజె వద్దకువద్దనుకుంటే ఢి ల్లీలోకి సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వద్దను వెళదామని పేర్కొన్నారు. తేదీ, సమయం చెబితే ఢిల్లీలో సివిసి వద్దకు తాను వస్తానని, అమృత్ టెండర్లకు సంబంధించిన దస్త్రాలు తీసుకొని సంబంధిత అధికారులను రమ్మనాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు వచ్చినా, రాకున్నా తాను సివిసికి కచ్చితంగా ఫిర్యాదు ఇస్తానని వెల్లడించారు. సిఎం, మంత్రి పొంగులేటి హైకోర్టు సిజె దగ్గరికి వస్తారో, సివిసి దగ్గరికి వస్తారో తేల్చుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం బిఆర్ఎస్ నేతలు వద్దిరాజు రవిచంద్ర, తాటికొండ రాజయ్య, బాల్క సుమన్, హరిప్రియ, వాసుదేవరెడ్డి తదితరులతో కలిసి కెటిఆర్ మీడియా సమావేశం వివరాలు 2లో

# హైడ్రా హైస్పీడ్



**కూకట్‌పల్లి/అమీన్‌పూర్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అనధికారికంగా నిర్మించిన అక్రమ కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూ ల్చేస్తోంది. ఆదివారం ఒక్కరోజే హైడ్రా అధికారులు కూల్చివేతల ద్వారా హెచ్‌ఎండిఏ పరిధిలోని మూడు ప్రాం తాల్లో సుమారు 8 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నా రు. అమీన్‌పూర్‌లో పోలీసు బలగాల పహారాతో కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడ ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన అక్రమ ని ర్మాణాలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకుపడ్డాయి. ఉద యం7 గం.ల నుంచి మొదలైన కూల్చివేతలు రాత్రి 10 గంటల తర్వాత కూడా కొనసాగాయి. హైడ్రా డిఎస్‌పి శ్రీనివాస్ నేతృత్వంలో అమీన్‌పూర్ తహసిల్దార్, మున్సిపల్ క మిషనర్ జ్యోతి రెడ్డి పర్యవేక్షణలో కూల్చివేతలు జరిగాయి.పటేల్ గూడా సర్వేనెంబర్ 12లో నిర్మించిన 30 ఇళ్లతోపాటు కిష్టారెడ్డిపేట్ స ర్వేనెంబర్ 164లో తప్పుడు ప త్రాలతో ఆక్రమించి నిర్మించి న 3 వాణిజ్య సముదాయాల ను హైడ్రా కూల్చేసింది. దాదా పు 100 మంది పోలీసులు, డిఆర్‌ఎఫ్, జిహెచ్‌ఎంసి సిబ్బందితో ఏకకాలంలో రెండు చోట్ల కూల్చివేతలు చేపట్టింది హై డ్రా క్రిష్టారెడ్డిపేట సర్వే నెంబర్ 12లో ప్రభుత్వ స్థలాన్ని ఆ క్రమించి నిర్మించిన వాణిజ్య సముదాయాలను నేలమట్టం చేశారు. సదరు అక్రమ నిర్మాణదారుడు గతంలో సైతం రెవెన్యూ అధికారులకు అనేక విధాలుగా రాజకీయ సభ్యులతో ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకుండా అడ్డుకునే ప్రయ త్నం చేసి సఫలీకృతమైనప్పటికీ హైడ్రా అధికారుల జోక్యం తో అక్రమనిర్మాణాలు కూలక తప్పలేదు.**వాయిదా పడిన ఐలాపూర్..** అమీన్‌పూర్ పరిధిలోని ఐలాపూర్ సర్వేనెంబర్ 208 లో ఆక్రమించిన నిర్మాణాలను కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించినప్పటికీ సమ యం మించి పోవడంతో ఐలాపూర్‌లోని అక్రమ నిర్మాణాలను వాయిదా వేసినట్టు తెలిసింది. ఐలాపూర్‌లో దాదాపు మూడు ఎకరాల స్థలాన్ని ఆక్రమించి క్రిష్టారెడ్డిపేట్ శ్రీరామ్ నగర్ కాలనీ సర్వే నెంబర్ తో పత్రా లు సృష్టించినట్టు అధికారులు గుర్తించారు. వీటిని త్వరలోనే హైడ్రా అధికారులు కూల్చి వేయనున్నట్లు సమాచారం. కూకట్‌పల్లి నల్ల చెరువు మొత్తంవిస్తీర్ణం 27 ఎకరాలుగా ఉంది. కూకట్ పల్లి గ్రామం బాలానగర్ మండలపరిధిలోని సర్వే నంబరు 66,67,68,69 లలో చెరువు విస్తరించి ఉం ది. ఈ చెరువులో మొత్తం 16 (వాణిజ్యషెడ్లు, ప్రహరీగోడ లు) కూల్చివేసి 4 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు.అలాగే కిష్టారెడ్డిపేటలోని ప్రభుత్వభూమిలో ఆక్రమణలను తొలగించి సర్వేనంబరు 164లోని 3 భవనాలు జీం4 అంతస్థులు నేలమట్టంచేసి ఒక ఎకరం ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. పటేల్‌గూడ ప్రభుత్వభూమి సర్వేనంబర్ 12/2, 12/3లో 25 ఆర్‌సిసి నిర్మాణాలు జీం1 అంతస్థులను తొలగించి 3 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆక్రమణలను తొలగించడంద్వారా హైడ్రా సుమారు 8 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.బాధితులు వేడుకున్నా : కూకట్‌పల్లి సర్కిల్‌లోని నల్ల చెరువుకు ఆదివారం ఉ. 6 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు, మునిసిపల్ రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున చేరుకుని ఇదివరకే నోటీసులు జారీ చేసిన వివరాలు 2లో

## తెలంగాణలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు



## తెలంగాణలో ఐదు రోజులపాటు భారీ వర్షాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాగల ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆవర్తన ప్రభావంతో కొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. రాష్ట్రంలో 11జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదిలాబాద్, ఆసిఫాబాద్ ,మంచిర్యాల ,నిర్మల్ , పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం , నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట , యాదాద్రి భువనగిరి , రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ ,వికారబాద్,సంగారెడ్డి, మెదక్ ,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్ ,గద్వాల జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం వివిధ శాఖల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ప్రజలు కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరిలో అత్యధికంగా 77 మి.మి వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్ నగరం పరిధిలోని ఆసిఫ్‌నగర్‌లో 63.8, గోల్కొండలో 63.1, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 61.2, మంచిర్యాల జిల్లా బీమారంలో 61.2, జగిత్యాల జిల్లా మేడిపల్లిలో 60.8, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారంలో 50.3, గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్‌లో 49.9, ఖైరతాబాద్‌లో 49.9, నిర్మల్ జిల్లా పెండిలో 48.6 మి.మి చొప్పున వర్షం కురిసింది.

## అమృత్‌లో అవినీతి లేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిని ఊడగొట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం మెడకు చుట్టుకుంటుందని కెటిఆర్ అన్నారు. భార్య సోదరుడు బావమరిది కాకుండా ఏమవుతారు..? అని ప్రశ్నించారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కెటిఆర్ ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి తరచుగా చెప్తున్న ఫోర్త్ సిటీ కాదు అని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదు, బోగస్ అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. కార్మికుల రెక్కల కష్టాన్ని కాంగ్రెస్ సర్కార్ దోచుకుంటోందని విమర్శించారు. ఒక్కో కార్మికుడికి సంస్థ లాభం రూ.4,701 కోట్లలో 33 శాతం ఇస్తే రూ.3.70 లక్షలు అందాలని స్పష్టం చేశారు. కెసిఆర్ హయాంలో సింగరేణి ఎన్నో విజయాలు సాధించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి కలిసి సింగరేణిని ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తున్నాయని కెటిఆర్ ఆరోపించారు.

## హైడ్రా హైస్పీడ్

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 16 అక్రమ షెడ్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా బాధితుల ఆర్తనాదాలతో విలపిస్తూ లబోదిబోమన్నారు. ముందుగా నోటీసులు ఇవ్వలేదని, అసలు వారు లీజుకు తీసుకున్న సమయంలో అది ఎఫ్‌టిఎల్ పరిధి, బఫర్ జోన్ అని తెలియని వాపోయారు. కనీసం సామాన్లు తీసుకువెళ్లే సమయాన్ని ఇవ్వకపోవడంతో పెద్ద మొత్తంలో నష్టంవాటిల్లి రోడ్డుపై పడ్డామన్నారు. పలువురు బాధితులు ఆత్మహత్యలే తమకు శరణ్యమని, మరికొందరు షెడ్లలో తమను పెట్టి కూల్చివేయాలని అడ్డుకున్నారు. పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించి ఆ షెడ్లను కూల్చివేశారు. ఆక్రమణల నుంచి నల్ల చెరువును కాపాడాలని పలువురు నియోజకవర్గ నేతల విజ్ఞప్తులకు స్పందించి అధికారులుకళ్లుతెరిచి కూల్చివేయడంతో సంతోషం వ్యక్తంచేశారు.



# అమీన్ పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కూల్చివేతలు

**సంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 22 (పిసిడబ్లా న్యూస్ ప్రతినిధి):** ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జొన్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను వరుసగా కూల్చివేస్తూ వస్తుంది హైడ్రా ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ, పటేల్ గూడ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 12 ప్రభుత్వ భూమిలో.. గత రెండు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉండి ఇపుడు నిర్మాణం పూర్తి అయిన ఇండిపెండెంట్ ఇళ్లను..ఈరోజు హైడ్రా అధికారులు బారి బందోబస్తు మధ్య కూల్చి వేశారు.సదరు నిర్మాణాలు మొత్తం బడా రాజకీయ నాయకులు కుమ్మక్కై అవినీతి పరంగా అనుమతులు ఇచ్చి.. ఇపుడు పెద ప్రజల గుండెల్లో బాధను నింపారు అని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.రెండు సంవత్సరాలనుండి నిర్మాణంలో ఉన్న ఈ కట్టడాల చుట్టూ అధికారులు, చిన్నా-పెద్ద నాయకులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం-సిబ్బంది, ఎలక్ట్రిసిటీ



అధికారులు తిరుగుతూ..ఎవరు కూడా ఈ నిర్మాణాలను మొదటి దశ నుండే ఆపకుండా.. ఇపుడు కూల్చివేయడం ఎంటి అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనాలను కొన్న ప్రజలు వాటి గురించి గ్రామ పంచాయతీకి వెళ్ళి ఎంక్వైరీ చేసుకుంటే ప్రభుత్వ భూమి అని కనీసం తెలుపలేదు..కాబట్టే మేము ఈ భవనాలను కొనుక్కొని మోసపోయాము అని బాధితులు తెలిపారు.. మాకు న్యాయం చేయండి అలాగే మమ్మల్ని తప్పు దోవ పట్టించిన అధికారులను, నాయకులను బేషరతుగా శిక్షించాలని అటు బాధితులు మరియు ప్రజలు డిమాండ్ చేశారు.

# 4నెలలు, 4500 ఫోన్లు ట్యాప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలువురు ముఖ్య నేతలే టార్గెట్‌గా ఈ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలుస్తోంది. అప్పటి పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మిత్రులు, అనుచరుల ఫోన్లను, అలాగే బిజెపి ముఖ్య నేత ఈటెల రాజేందర్ ఫో న్‌తో పాటు, ఆయన గన్‌మెన్, పిఆర్‌ఓ, సెక్యూరిటీల ఫోన్లు ట్యాపింగ్ గురైనట్టు విచారణలో వెల్లడైంది. 4 నెలల్లో 4500 ఫోన్లను ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 80% పైగా ఎయిర్ టెల్ కస్టమర్లు ఉన్నారు. ఎన్నికలకు 15 రోజుల ముందు కాంగ్రెస్ కు చెందిన 190 మంది ఫోన్లను ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రణీత్ రావు ట్యాప్ చేయించారని వెల్లడైంది.అనంతరం ట్యాప్




చేసిన 340 జిబికి చెందిన భారీ సమాచారాన్ని ధ్వంసం చేసినట్టు వెలుగులోకి వచ్చింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దర్యాప్తులో కీలక పురోగతి చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులుగా భావిస్తున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ఒఎస్డీ ప్రభాకరరావు, మీడియా ఛానెల్ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం వీరిద్దరూ అమెరికాలో ఉన్నారని అనుమానిస్తున్న పోలీసులు వారిని హైదరాబాద్ తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలకు సిబిఐ అనుమతిచ్చింది. రెడ్ కార్నర్ నోటీసు కోసం హైదరాబాద్ పోలీసులు పంపిన నివేదికను సమ్మతించిన సిబిఐ ఇంటర్‌పోల్‌కు లేఖ రాసింది.

# వెల్లుల్లి @400

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిత్యావసరలైన కూరగాయల ధరలు మళ్లీ నింగినంటుతు న్నాయి. వెల్లుల్లి ఘాటెక్కింది. ఏకంగా కిలో ధ ర రూ.400కు పెరిగిపోయింది. దృఢమైన రె బ్బలతో కూడిన వెల్లుల్లి గడ్డలు మార్కెట్లో కనిపిచంటం లేదు . రైతు బజార్లలో అది కూడా నా సిరకం సరుకే లభిస్తోంది. ఒక వైపు చైనా వె ల్లుల్లి దిగుమతులను అడ్డుకుంటుంటే ..మరోవైపున దేశీయంగా వెల్లుల్లి దిగుమతులు వినియోగానికి సరిపడినంతగా లభ్యతలేదని మా ర్కెట్ వర్గాలు చెబుతున్నాయి.కిలో రూ.150 నుంచి రూ.200కు మించని వెల్లుల్లి ధరలు ఇంతగా పెరిగిపోవటం ఆందోళన గొలుపుతోంది. పుదీనా కట్ట ముట్టుకుంటే షాక్ ఇస్తోం ది. కొత్తిమీర కట్ట కూడా అదే పరిస్థితి. ఆదివా రం రైతు బజార్లలో కొత్తిమిర కట్ట ధర రూ.50 పలికింది. పుంటికూరకు కూడా గిరాకీ పెరిగిం ది.ఒక్కో కట్ట రెండేసి రెమ్మలతో కలిపి నాలు గు ఒకేకట్టగా చేసి రూ.20చొప్పున విక్రయిస్తున్నారు. అదికూడా తాజాదనంలేని పుంటిఆకు లే దిక్కవుతున్నాయి. ఉల్లిపొరక రూ.45కు చే రింది. ఇతర ఆకు కూరల ధరల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఉల్లిగడ్డల ధరలు గత వారం రోజులుగా కిలో రూ.50కి తగ్గటం లేదు.ఇప్పట్లో వీటి ధరలు తగ్గే అవకాశాలు తక్కువే అని



వ్యాపారులు చెబుతున్నారు. బయటి మార్కెట్లలో కిలో రూ.55నుంచి రూ.60ధరలో విక్రయిస్తున్నారు. బెంగుళూరు టమటా కిలో రూ.35నుంచి కిందకు దిగటం లేదు. బీన్స్ ధరలు ఏకంగా రూ.150కి చేరిపోయాయి. బ్రాడ్ బీన్స్ రూ.70కి చేరాయి.బీట్‌రూట్ ధరలు కిలో రూ.40కు పెరిగాయి. కాకరకాయలు ధరలు మరింతగా చేదెక్కాయి.కిలో 30నుంచి రూ.40కి లభించే వీటి ధరలు కిలో రూ.80చొప్పున విక్రయిస్తున్నారు. వంకాయల ధర రూ.40, క్యాబేజి రూ22, కాప్సికం రూ.60చొప్పున పెరిగాయి.. నాశిరకం చిక్కుడు కాయల ధరలు కూడా రూ80నుంచి 100కు చేరాయి.క్యారెట్ ధరలు మండిపోతున్నాయి.కిలో రూ.40కి మించిన వీటి ధరలు ఏకంగా రూ.63కు చేరాయి. కాలిఫ్లవర్ రూ.35,ముల్లంగి రూ.60కి పేరిగాయి. అల్లం మరింత ప్రియంగా మారింది. మార్కెట్లకు కొత్త పంట చేరుతున్నా అల్లం ధరలు మాత్రం తగ్గటం లేదు. కిలో రూ.160చొప్పున విక్రయిస్తున్నారు. ఈ సీజన్‌లో ధరల ఘాటు కొంత తగ్గింది అంటే అది పచ్చిమిరప ఒక్కటే కనిపిస్తోంది. నెల కిందట రూ.60నుంచి 80వరకూ ధర పలికిన పచ్చిమిరప మార్కెట్‌లో తెల్లరకం రూ.30,నల్ల రకం మిరప రూ.40కి తగ్గాయి. బెండకాయల ధరలు ప్రేలిపోతున్నాయి. కిలో రూ.25కు మించని వీటి ధరలు ఏకంగా రూ.60కి పేరిగిపోయాయి. పుదీనా కట్ట రూ.72కు పెంచివేశారు. బంగాళదుంపలు కిలో రూ.30, ముల్లంగి రూ.60, పొట్లకాయ రూ.60, చిలగడదుంప రూ.50, టామాటా కిలో రూ.30చొప్పున విక్రయాలు జరిగాయి.**పల్లినూనె రూ.146 :** రైతుబజార్లలో విజయ బ్రాండ్ నూనెల ధరలు లీటరు వేరుశనగ నూనె ప్యాకెట్ రూ.146చొప్పున విక్రయిస్తున్నారు. పొద్దుతిరుగుడు రూ.130, పాయాయిల్ రూ.122, రైస్ బ్రాన్ ఆయిల్ రూ.132, నువ్వుల నూనె రూ.220 ధరలతో విజయ బ్రాండ్ ఔట్‌లెట్ల ద్వారా విక్రయిస్తున్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి:హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్‌ఎస్ వచ్చాకనే ఆగిన ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి అయిందని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను హరీశ్ రావు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఎల్లంపల్లి ప్రజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురై, పెండింగ్ ప్రాజెక్టుగా మిగిలిన ఎల్లంపల్లి ప్రాజెక్టును బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిందన్న విషయాన్ని మరిచిపోతున్నారని అన్నారు. పేరుకే బ్యారేజి పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదని చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను గాలికి వదిలేశారని అన్నారు. ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు భూసేకరణ కాలేదు అని, పునరావాస కాలనీలుపూర్తి చేయకపోవడంతో ముంపులోకి వచ్చిన గ్రామాల తరలింపు జరగలేదని పేర్కొన్నారు. కరీంనగర్ - మంచిర్యాల రాజీవ్ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మించలేదు అని, 144 మీటర్లకు నీరు చేరితే పాత లోలెవెల్ బ్రిడ్జ్ మునిగిపోయేదని.. రాకపోకలు బంద్ అయ్యేవి అని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఎల్లంపల్లి బ్యారేజి పూర్తి అయినా ఈ కారణాల వలన పూర్తి స్థాయిలో నీరు నింపలేక నిరుపయోగంగా ఉండిపోయిందని, తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించి, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి, రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్ ఆర్ ఎల్ 148



మీటర్ల వరకు 20 టిఎంసిల నీటిని నింపామని వివరించారు. అది బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత అని వ్యాఖ్యానించారు.ఇది బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత : తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు పరిహారం చెల్లించామని హరీశ్‌రావు తెలిపారు. రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్.ఆర్.ఎల్ 148 మీటర్ల వరకు 20 టిఎంసిల నీటిని నింపామని వివరించారు. ఇది బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, హైలెవెల్ బ్రిడ్జి, రహదార్ల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లను వెచ్చించిందని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ హయాంలోనే బ్యారెజ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి ప్రాజెక్టును ఒక కీలకమైన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చిన తర్వాతనే జలాశయం మీద ఆధారపడిన అన్ని ప్రాంతాలకు నీటిని అందించే పని ప్రారంభం అయిందని వెల్లడించారు. ఇదంతా జరిగింది తెలంగాణ ఏర్పడిన తర్వాతనే అన్న వాస్తవాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తించకపోయినా కరీంనగర్ రైతులకు తెలుసునని చెప్పారు. తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని అన్నట్టు మీరు అన్ని ప్రాజెక్టులను అప్పగించినట్టు ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిరుపయోగంగా తమకు అప్పగించితే దాన్ని రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చిమని హరీశ్‌రావు తెలిపారు.మంత్రి ఉత్తమ్ చెప్పింది అబద్ధమైతే ప్రివిలేజ్ మోషన్ : మొత్తం మీద గత నాలుగేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థ ద్వారా సుమారు 20,33,572 ఎకరాలకు సాగునీరు అందిందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారన్నారు. ఇది అబద్ధమైతే ఈ అబద్ధాలు చెప్పి శాసన సభ్యులను తప్పుదోవ పట్టించినందుకు ఆయన మీద ప్రివిలేజ్ మోషన్ పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయం మీద మంత్రి పొన్నం వివరణ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సమస్యలు పట్టించుకోని అధికాలు నిరసన తెలుపుతున్న కర్ర సత్య ప్రసన్న వెంకట్రాంరెడ్డి



**రామడుగు, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో పల్లె ప్రగతి వనంలో చెట్లు కొట్టి వేసిన పట్టించుకోని కరీంనగర్ డిపిఓ గోపాల్ రావు పేట హనుమాన్ టెంపుల్ నిర్మాణం కు కరీంనగర్ కు పంచాయతీ కార్యదర్శిని పిలిపించి కొని సరైన ఆధారాలు లేకుండా అనుమతి ఇచ్చినందుకు నిరసన తెలిపిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకట్ రామ్ రెడ్డి కర్రసత్య ప్రసన్న మాట్లాడుతూ మా ఇంటికి గుడి నీడ పడుతుందని వాస్తు ప్రకారం మంచి జరగదని కరీంనగర్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కరీంనగర్ డిపిఓ రవీందర్ హనుమాన్ టెంపుల్ కు పాత గుడి ఎనిమిది ఫీట్లు అయితే కొత్త గుడికి 9 ఫీట్లు వెడల్పు అనుమతి ఇవ్వడం దక్షిణం ఉత్తరం మా ఇంటి హద్దులు ఉంటే తప్పుగా పేర్లురాసి నాకు నష్టం కలిగించారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న వెంకట్రామిరెడ్డి తెలిపారు. కరీంనగర్ డిపిఓ రవీందర్ పై కలెక్టర్ చర్య తీసుకోవాలని పత్రికా ద్వారా కోరుచున్నాను.

## 28న మెగా లోక్ అదాలత్

**• రాజీ మార్గమే రాజ మార్గం**



**టేకుమట్ల, 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోఈ నెల 28 వ తేదీన నిర్వహించే మెగాలోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టేకుమట్ల మండల పారా లీగల్ వాలంటీర్ అంబాల రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్,భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజలందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రాజీ మార్గమే రాజ మార్గం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వాడుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**ఖమ్మం సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం త్రీ టౌన్ 36 డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచన మేరకు కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తన సొంత నిధులతో ఎస్ పార్క్ , పి సి కే తోట వరద బాధితులకు రెండు లక్షల రూపాయలు విలువయే నిత్యవసర సరుకులను 200 కుటుంబాలకు అందజేశారు . ఈ కార్యక్రమానికి ఆర్ జె సి కృష్ణ , చిరుమమిళ్ళ కిరణ్ కుమార్ , పగడాల నాగరాజు , కొత్త వెంకటేశ్వరరరావు లు పాల్గొని కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కన్నం ప్రసన్న కృష్ణ , రవి నాయక్ , కనకం భద్రయ్య , మాటేటి కిరణ్ కుమార్ , దివాకర్ గుప్త , ఏవి రామారావు , గరికే రవికుమార్ , సిహెచ్ సత్యం , పిల్లుట్ల కృష్ణ , నేరెళ్ళ ఉపేందర్ , వనిగళ్ళ భాస్కర్ , బచ్చు మురళి పాల్గొన్నారు .

## రైతులు చిరు వ్యాపారులు స్థానిక ప్రజలు సహకార బ్యాంక్ సేవలు ఉపయోగించుకోవాలి

**• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**రామడుగు/గంగాధర, సెప్టెంబర్ 22(పీసీడబ్ల్యు న్యూస్):** గంగాధర మండల కేంద్రంలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ శాఖ కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులు చిరు వ్యాపారులు స్థానిక ప్రజలు సాహ కార బ్యాంకు సేవలో ఉపయోగించుకోవాలని తక్కువ వడ్డీ రేటులకు రుణాలు అందించే సహకార బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని అన్నారు. కరీంనగర్ జిల్లాలో రెండో బ్రాంచ్ గా గంగాధరలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ సేవలు అందించ నున్నదని తెలిపారు. అడిషన ల్ కలెక్టర్ బ్యాంకు అసోసి యేట్ చైర్మన్ విలాస్ రెడ్డి సిఈఓ మును గొండ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అలరించిన ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి గాన మాధురి



**ఖమ్మం, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ , సుధా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు , ప్రముఖ సీనియర్ గాయకుడు ఎస్.కె. అంజాద్ పాషా మరియు సీనియర్ గాయకులు ఎస్.కె.అంజాద్ పాషా , కె.జనార్ధన్ రావు , యం.డి. జాఫర్ , ఎస్. ప్రకాష్ , ఆకుల గణపతిరాజు మరియు గాయనీమణులు సీనియర్ గాయకురాలు 32 గం?ల రికార్డ్ గ్రహీత శ్రీమతి మాలతీ నాయుడు , శ్రీమతి క్రిష్ణ శబరి , శ్రీమతి స్వప్న తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపించారు . దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియ ను సన్మానించారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్ , మొగిలి , రాంబాబు లు వ్యవహరించారు . కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు . దీనికి ప్రత్యేక సౌండ్ సిస్టంను తిరుమల సౌండ్ సిస్టం వారు అందించారు .

## శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ మున్సిపాలిటీ,రాజీవ్ గృహ కల్ప లోని ముదవ వార్డ్ లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుని నిమర్జననికి ఘనంగా ఈరోజు ఏర్పాట్లు జరుగుచున్నాయి,ఈ వినాయక నవరాత్రి వేడుకలను యూత్ అసోసియేషన్ కమిటీ, ప్రసాద లడ్డు వేలంతో పాటు కాలనీ ప్రజలు ఆరోగ్యంగా, యూత్ మంచి విద్యను పొందలని, ఎలాంటి ఇబ్బందులు లేని జీవనం సాగాలని సభ్యులు ఒకే రకమైన వస్త్రధారణ ధరించి ప్రజలకు మహా అన్నదానం, హెూమం, రోజు పూజలతో ఆ బొజ్జ గణపయకు కార్యక్రమలు నిర్వహించారు,ఈ గొప్ప కార్యక్రమలో కార్యవర్గ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత... ప్రధానోపాధ్యాయుడిదే బాధ్యత

**- గాయాల పాలవుతున్న విద్యార్థులు, ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**



**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 22 (పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పోలేపల్లి గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక పాఠశాలలోగత 5నెలల క్రితం పాఠశాలలో నూతనంగామరుగుదొడ్లను నిర్మాణం చేపట్టారాని . గుర్తులేదారు నిర్లక్ష్యంతో పనులను అసంతృప్తిగా వదిలేయడంతో విద్యార్థులు మరుగుదొడ్లోకి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో కాలుజారి కింద పడిపోతూ గాయాలపాలైకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల క్రితం గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విషయాన్ని వివరించారు. సంబంధిత అధికారులకు పనులు పూర్తి చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా నేటి వరకు అదే పరిస్థితి కొనసాగుతుందని గ్రామస్తులు అంటున్నారు. పాఠశాలలో నూతనంగా ప్రధానోపాధ్యాయులు గా నియమితులైన బానోతు భీమ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని సంబంధిత అధికారులతో చర్చించి పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండాలి....

**• బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలెదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేలా బీజేపీ కార్యకర్తలు ముందుండాలని తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు సందర్భంగా గొల్లపెల్లి, నేదునూర్, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూర్ గ్రామాల్లో మండల శాఖ ఆధ్వర్యంలో పర్యటన చేసారు. ఈ సందర్భంగా శక్తి కేంద్ర సమావేశం ఏర్పాటు చేసారు.వచ్చునూర్ రెవెన్యూ పరిధిలో వివిధ రకాల సమస్యల కోసం అధికార వర్గాల నుండి ప్రజాప్రతినిధుల వరకు వినతిపత్రాలిస్తూ పోరాడాలని అన్నారు.సీనియర్ నాయకులు కరివేద లక్ష్మారెడ్డి, మేడిపల్లి జనార్ధన్ రెడ్డి,కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, సభ్యత్వ నమోదు సహా ప్రముఖ్ గడ్డం అరుణ్,జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,ఉప్పులేటి జీవన్, వర్ణ దేవేందర్ రెడ్డి, వీణవంక అంజయ్య,బండి స్వామి,పొలం కనుకయ్య, సుధాకర్ రెడ్డి,మద్దూరి చిరంజీవి,శివ,శృతేష్,శ్రీరామ్,శ్రీను,గణేష్,గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుని సన్మానించడమైంది. మాకు మార్గదర్శనం చేసి ప్రోత్సహించిన మండల అధ్యక్షన్ని మా గ్రామం తరుపున సన్మానించడం జరిగింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చైర్మన్ రవీందర్ రావు





**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆర్టీసీ కార్మికుడు ఇలాసాగరం రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారిని, ఐనవోలు మండలం లింగమోర్రి గూడెం గ్రామానికి చెందిన బుర్ర శ్రీహరి సతీమణి సరిత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసు కొని, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఎంజీఎం మార్చురీ వద్దకి వెళ్లి వారి పార్థివ దేహలకు నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరా మర్శించారు. వీరి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఏఐఎఫ్బీ పార్టీలో సురేందర్ సన్నీ చేరిక....



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో దళిత, ప్రాజా సంఘాల నాయకుడు బొంకూరి సురేందర్ సన్నీ చేరారు. కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శేఖర్ ఆద్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి సన్నీకి ఆదివారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సన్నీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలోకి ఆహ్వానించిన బండ సురేందర్ రెడ్డి, బండారి శేఖర్ లకు సురేందర్ సన్నీ కృతజ్ఞతలు తెలిపారు.

## 3.5 కోట్ల సార్లు దురుద్ షరీఫ్ పూర్తయిన సంద్భంగా నిర్వహించిన జల్సా కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని క్రిస్టల్ కన్వెన్షన్ ఖాన్‌పురాలో మెహఫిల్ జికర్ ముస్తాఫావుల్ల కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఈద్ మిలదుల్ నబీ జల్సా వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి ఉల్లమ మౌలానా ఖాద సయ్యద్ షా అజీజుల్లా ఖాద్రి పాల్గొన్నారు, అజీజుల్లా ఖాద్రి ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం మానవాళికి ఇచ్చిన సందేశాల గురించి వివరించారు, 3.5 కోట్ల సార్లు దురుద్ షరీఫ్ పూర్తి చేయడం సంతోషకరమని తెలిపారు, ఈ కార్యక్రమన్ని స్త్రీలు, మరియు పురుషులకు ప్రత్యేక విభాగంలో ఏర్పాటు చేశారు, స్త్రీలు మరియు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేంద్రమంత్రిని కలిసిన చిట్యాల బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల, సెప్టెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్రం మత్స్య, పశుసంవర్ధక మరియు డైరీ, మైనార్టీ శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ ను బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించారు. చిట్యాల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి..రాష్ట్రానికే చిట్యాల మండలాన్ని సభ్యత్వ నమోదులో ఆదర్శంగా నిలుపాలని వెంకటేష్ గౌడ్ కు కేంద్రమంత్రి సూచించారు.



# దసరా పండగ బిగ్ సేల్ సీఎంఆర్ షాపింగ్ మాల్




**ఖమ్మం, సెప్టెంబర్ 22 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు దసరా పండుగ సందర్భంగా గొప్ప ఆఫర్లు ప్రారంభించడం జరిగింది. ప్రతిరోజు 9 లక్కీ విన్నర్స్ బంపర్ ఆఫర్లను గెలుచుకుంటారు ఖమ్మం పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఇట్టి విషయాన్ని సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ మురళి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో బొమ్మకల్‌లోని రజ్వీ చమన్‌లో అధ్వనంగా రోడ్లు



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని బొమ్మకల్ గ్రామపంచాయతీ పరిధిలో గల రజ్వీచమన్ లో రోడ్ల పరిస్థితి అధ్వనంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా నగర శివారులోని బొమ్మకల్ పరిధిలో గల రజ్వీ చమాన్ కాలనీలో నడవలేని పరిస్థితి నెలకొంది. దీనిపై కాలనీకి చెందిన సయ్యద్ ముజారఫ్ కలెక్టర్ కు, సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.

## రెడ్డి జన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కు హాజరైన కాంగ్రెస్ నేతలు...





**జగిత్యాల, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డి జనసంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంనకు హాజరైన కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆలానాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన జర్నలిస్టులు

**కురవి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని రాజోలు గ్రామ చివారు బాలుతండాకు చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ మాలోతు ఆలా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహాదేవ్ బేతమల్ల, టియుడబ్ల్యూజె (ఐజెయు) కురవి, సీరోలు మండలాల ప్రధాన కార్యదర్శిలు ప్రమోద్ నాయక్, మడ్డి వీరన్న గౌడ్, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జర్రిపోతుల మహేష్ గౌడ్, రాజోలు గ్రామ మాజీ సర్పంచ్ రామారావు తదితరులు ఉన్నారు.



# స్థానిక సంస్థల సమరానికి సమాయత్తం కావాలి...

- ఆరు పథకాలతో ప్రజలకు చేరువ
- ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- ఆ కమిటీల్లో కార్యకర్తలు చోటు దక్కించుకోవాలి
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...



**మానకొండూర్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సమాయత్తమయ్యేలా ఇప్పటినుంచి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు,మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం గాంధీభవన్లో పార్టీ జిల్లాల అధ్యక్షులు,జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్చార్జిలతో పార్టీ స్థితిగతులు, రాష్ట్రంలో 9 నెలల కాంగ్రెస్ పాలన పై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తితో ఉన్న వారంతా తమ తమ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ, సమస్యలు తెలుసుకుంటూ వారితో మమేకం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.ఆరు పథకాల హామీలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా పార్టీ కార్యకర్తలు నాయకులు చూడాలని ఆయన కోరారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందలేని కుటుంబాలను గుర్తించి వారితో సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేయించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరలో చేపట్టబోతున్నారని, ఇక నుంచి గ్రామస్థాయిలో ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, ఆ కమిటీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చోటు దక్కించుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ కమిటీల్లో స్థానం పొందడం వల్ల గ్రామంలో అర్హులైన వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేసే అవకాశం లభిస్తుందని, తద్వారా ప్రజలకు, పార్టీ కుటుంబ సభ్యులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువులు సరఫరా



**ఖమ్మం, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో ఆదివారం జూబ్లీ పుర కాలనీలో తెలంగాణ ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గతంలో రాష్ట్రంలో భారీ వర్షాలతోటి ప్రజలు చిన్నాభిన్నమైన విషయం అందరికీ తెలిసినదే దాంట్లో భాగంగా ఖమ్మం జిల్లాలో ఎరుకల వరద బాధితుల 75 కుటుంబాలకు 15 రోజులకు సరిపోయి నిత్యవసర వస్తువులను తెలంగాణ ఎరుకల ఉద్యోగుల సంక్షేమం సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చీఫ్ అడ్వైజర్ శ్రీరామ్ సదానందం , చీఫ్ అడ్వైజర్ జ్ఞానేశ్వర్ సార్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎరుకల జాతిలో పుట్టి ఉద్యోగాలు చేస్తున్నందున మా వంతు మేమున్నామని నిరుపేద ఎరకల వరద బాధితులకు మా వంతుగా మేము సహాయం చేశామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ సాహిత్యంగా పాల్గొని సహాకారాలు అందించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి. రవికుమార్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ , రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగొండ వీరన్న , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వెలుగు ఉపేందర్ , ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు మొగిలి నరేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా కార్యదర్శి అంగిడి స్వామి , బొజ్జ గాని రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి పుట్టపర్తి వెంకటరమణ , గరిక శ్రీనివాసు , పుట్టపర్తి బాలస్వామి , శ్రీరామ్ ప్రసాదు , అంగిడి రామకృష్ణ , పుట్టపర్తి శ్రీనివాసు , అంగిడి స్వామి , అంగిడి బాలస్వామి , అంగిడి స్వామి , అంగిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు యావత్తు మానవాళికి దిక్సూచి...

- మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్
- వేములవాడలో జల్సా రహమతుల్ లీల్ ఆలమీన్ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం



**వేములవాడ, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవితం అనుసరణీయమని ప్రవక్త చెప్పిన ప్రవచనాలు యావత్తు మానవాళికి దిక్సూచి అని ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితం గడిపినప్పుడే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందని మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొయుద్దిన్ అన్నారు. మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని సందర్భంగా ఆదివారం వేములవాడ పట్టణంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఎదుట గల మస్జిదే మొయిన్ లో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై ఆధ్యాత్మిక సదస్సు జల్సా రహమతుల్ లీల్ ఆలమీన్ నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ముఫ్తి ఫియాస్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త లేకుంటే ఇస్లాం లేదని, ఇస్లామీయ జీవన విధి, విధానాలను చూపించిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకు మాత్రమే ప్రవక్త కాదని, యావత్తు భూ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క జీవికి ఆయన ప్రవక్త అని తెలిపారు. ఆయన జీవిత చరిత్రను సమాజంలో ఉండబడే అన్ని ధర్మలా, మతాల, కులాల, వర్గాల వారికి తెలియ పర్చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ ఆధ్యాత్మిక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మదర్సా తాలిముల్ ఖురాన్ ప్రిన్సిపాల్ మౌలాన ఆసిమ్ హుస్సామి, పెద్దపల్లి పట్టణ ఇస్లామీయ ధార్మిక పండితులు మౌలాన లయిఖుల్లా, ముఫ్తి ఇంతియాజ్ అసాధి, ముఫ్తి షఫీ, మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కార్యకర్తలు ముఖరం, తౌహీద్, మహమ్మద్ రఫీ, వేములవాడ ముస్లిం ఇంతేజామియా కమిటీ అధ్యక్షుడు అక్రమ్, సభ్యులు ముషాహిద్, ఫహద్, సంధాని, షకీల్, పాషా తదితరులు ఉన్నారు.

## 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్, వారి అనుచరుల పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేతపై హర్షం



**ఖమ్మం, సెప్టెంబర్ 22 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి)** : 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష పూర్తిగా మాపై అక్రమ కేసులు బనాయించిందని మేము ఎలక్షన్లో ప్రచారంలో పాల్గొంటే డబ్బులు పంచుతున్నారని తప్పుడు ఆరోపణ మోపి అక్రమంగా కేసు పెట్టారని అన్నారు . మూడు నాలుగు సంవత్సరాలు తర్వాత కోర్టులో మకు అనుకూలంగా వచ్చిందని ఆ ధర్మం ఓడిపోయి ధర్మమే గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ మాట్లాడుతూ నా పై , నా మిత్రులు మామిడాల రవి , దొడ్డ నాగరాజు , షేక్ షఫీ ల పై గత ప్రభుత్వం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో %జ=.అశీ.109/2021 బ/o 171 వ,188 తీ/ష 34 ఞజ% సెక్షన్ కింద కేసులు పెట్టి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని అయినా సరే నా డివిజన్ ప్రజల కొరకు ఎదుర్కొంటున్నానని భవిష్యత్తులో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన 27వ డివిజన్ ప్రజల కొరకు పరితపిస్తానని 27వ డివిజన్ అభివృద్ధి కొరకు ప్రజల్లో మమేకమై వారిలో ఒక్కడిగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నా ప్రాణాలు ఉన్నంతవరకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని అన్నారు .

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు మొట్లపల్లి పాఠశాల విద్యార్థినుల ఎంపిక



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మ సందీప్ తెలిపారు మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కలాస మిశ్రతి, జన్ను ఇందు పదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక అయ్యారని ఈ క్రీడలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 21, 22, 23 తేదీలలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ బొమ్మ సందీప్ తెలియజేశారు.పాఠశాలలోని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడం అభినందనీయమని ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడానికి శాయ శక్తుల కృషి చేయాలని తెలియజేశారు అనంతరం ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కరుణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ స్వామి,సంపత్ కుమార్,వీరయ్య,ఉమారాణి, గ్లోరీ రాణి,కె రవీందర్,ఎన్ రవీందర్,శోభారాణి శకుంతల,కవిత, వసంత ,మధు,ఫిజికల్ డైరెక్టర్ సందీప్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్‌కి లోయర్ మానేరు డ్యాం ముంపు బాధితుల వినతి



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోయర్ మానేరు డ్యాం ముంపు గ్రామాల బాధితులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్ ని కలిసి తమకు జీవో 98 ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. జి.వో.98, తేది : 15.04.1986 ప్రకారం ఇప్పటి వరకు ముంపు బాధిత కుటుంబాలకు ఇరిగేషన్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, తమకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని గోడును వెల్లబోసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అధికారులకు, జిల్లా కలెక్టర్కు దరఖాస్తులు ఇచ్చామని, ఇప్పటి వరకు మాకు న్యాయం జరగలేదని చెప్పారు. ఇటీవల జలసౌధలో జరిగిన సమీక్షలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఇరిగేషన్ శాఖలో1800 లస్కర్ పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి కోసం పంపించినట్లు పలు పత్రికలలో వచ్చిన కథనాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాగా స్పందించిన పురమల్ల శ్రీనివాస్ ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దృష్టికి తీసుకెళ్లి ముంపు బాధితులకు ఉద్యోగాలు కల్పించేలా తగు చొరవ తీసుకుంటానని హామి ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వరాల శ్రీనివాస్, గసికంటి అనిల్, టి.వి స్వామి, వెన్నం వేణు, జెల్ల సతీష్, లక్ష్మణ్, రాజు, చిరంజీవి, చందు, లోయర్ మానేరు ముంపు గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన మీసేవ అధ్యక్షులుగా దేశబోయిన అనిల్



**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మీసేవ యూనియన్ సభ్యుల ఎన్నికను మహబూబాబాద్ లోని అనంతాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారిగా 100కు పైగా మీసేవ సెంటర్ల సభ్యులందరూ కలిసికట్టుగా భవిష్యత్తులో తమ తమ సమస్యలపై ప్రజలకు అందించవలసిన సేవలపై యూనియన్ నీ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కలిసికట్టుగా ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను యూనియన్ ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని యూనియన్ సభ్యులు తెలిపారు.యూనియన్ సభ్యుల ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా మీసేవ గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస చారి ,పిన్ని రాము,జిల్లా అధ్యక్షుడిగా దేశబోయిన అనిల్ కుమార్ ,కార్యదర్శి నరేష్,కోశాధికారి పెనుగొండ నాగేందర్,కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదులో మోర్చాలు క్రియాశీలకంగా పనిచేయాలి...

- పార్టీ మనందరికీ కుటుంబం లాంటిది... కుటుంబవిస్తరణ కోసం జరుగుతున్న మహత్తర కార్యక్రమం మెంబర్షిప్ డ్రైవ్....
- బిజెపి మోర్చాల, సెల్స్‌ల సంయుక్త కార్యాశాలలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,22(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి సభ్యత్వ డ్రైవ్ కేవలం ఒక ప్రోగ్రాంకాదని, కుటుంబం లాంటి మన పార్టీ పార్టీ యొక్క విస్తరణ కోసం జరుగుతున్న ఓ మహత్తర కార్యక్రమమని , ఇందులో మోర్చాలు , సెల్స్ క్రియాశీలకంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్లోని రేగుర్తి లో గల సాయి మహాలక్ష్మి గార్డెన్లో బిజెపి మోర్చాల, సేల్స్ ల సంయుక్త కార్యాశాల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నమ్మకున్న సిద్ధాంతం కోసం ఎంతో శ్రమించిందని, దేశంలో కొత్త రాజకీయ సంస్కృతి తీసుకురావడానికి ఎంతో కృషి చేసి, నేడు ప్రపంచంలోనే బలమైన పార్టీగా అవతరించిందన్నారు. ప్రపంచంలో ఏ పార్టీకి లేనివిధంగా 18 కోట్ల కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి అన్నారు. భారతీయ జనతా పార్టీ క్యాడర్ బేస్డ్ పార్టీ అని, కోట్లాది కార్యకర్తల శ్రమతోనే పార్టీ ఈ స్థాయికి చేరుకుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాం ఓ యజ్ఞం లాంటిదని, ఇందులో బిజెపి కార్యకర్త ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా బిజెపి మోర్చా లు, సెల్స్ సభ్యత్వ నమోదు కోసం తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలన్నారు. బిజెపి నిరంతరం సామాన్య ప్రజల ఆశయాలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా రాజకీయ ప్రయాణం కొనసాగిస్తుందన్నారు. అందుకే ప్రజలందరూ బిజెపి పట్ల విశ్వాసంతో ఉన్నారని, స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదులో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకోమలఆంజనేయులు,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకట రెడ్డి, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, ఎస్టి మోర్చా అధ్యక్షులు కట్ట రాజు, వివిధ మోర్చాల రాష్ట్ర బాధ్యులు ఎండి ముజీబ్, జాడి బాల్ రెడ్డి , యువ క్రాంతి , బల్బీర్ సింగ్ , అడిచెర్ల రాజు ,అవినాష్‌లు పాల్గొన్నారు.

# నగరంలో డ్రగ్స్ పట్టివేత

- ఇద్దరి అరెస్ట్.. మరో ఆరుగురిపై కేసులు నమోదు
- రూ.1.62 లక్షల విలువైన 27 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.62 లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఈఎస్ నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుశీల్‌కుమార్ ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి, చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగించాడు. అయితే, వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో తిరిగి స్వరాష్ట్రానికి వెళ్లిపోయాడు.అక్కడ బెంగళూరులో డ్రగ్స్ వ్యాపారం చేసే ప్రవీణ్‌సింగ్ రాయ్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్న సుశీల్‌కుమార్.. బెంగళూరు వెళ్లి ప్రవీణ్‌సింగ్ వద్ద ఎండీఎంఏ డ్రగ్‌ను రూ.3,000కు గ్రాము చొప్పున కొనుగోలు చేసి, నగరంలో రెట్టింపు ధరకు విక్రయించసాగాడు. నగరంలో సుశీల్‌కుమార్ వద్ద నుంచి గ్రాముకు రూ.5,000కు చొప్పున రమేశ్, చరణ్ కొనుగోలు చేసి, స్థానికంగా విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ అధికారులు డ్రగ్స్ విక్రయిస్తున్న సుశీల్‌కుమార్, దీపక్‌ను అరెస్టు చేసి, విచారించగా.. హితేష్, షేక్ మహ్మద్, బాబీకి డ్రగ్స్ విక్రయించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మరో ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.1.62లక్షల విలువ చేసే 27 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

# బయటి ఫుడ్ ప్రమాదకరం

- గడువు ముగిసిన వస్తువులతో ఆహారం తయారీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సోమాజిగూడ జల్‌పాన్ రెస్టారెంట్‌లో వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. పుట్టగొడుగులు, నువ్వుల నూనె, పాల ప్యాకెట్ తదితర ఆహార ప్యాకెట్లు గడువు ముగిసినట్లు తనిఖీలో తేల్చారు.వంటగది కిటికీకి అమర్చిన మెష్‌లో పావురం రెట్టలు ఉండి దుర్వాసన వెదజల్లుతున్నట్లు నిర్ధారించారు. దీంతో పాటు పంజాగుట్ట మెరిడియన్ రెస్టారెంట్‌లో వంటగది ప్రాంగణం అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. బిర్యానీ తయారు చేసే ప్రాంతంలో నీరు నిలువడం, ఫ్రిజ్‌లో ఉన్న వస్తువులకు లేబుల్స్ సరిగా లేవని తేల్చారు. సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకున్నట్లు ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు పేర్కొన్నారు.



# వృధా నీరు- అదనపు కరెంట్ ఖర్చు పిసిడబ్ల్యూ న్యూస్‌లో ప్రచురితమైన కథనానికి సానుకూలంగా స్పందించిన కార్యదర్శి



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని ఫతేపూర్ గ్రామపంచాయతీలో చాకలి బజారు చివరి ప్రాంతంలో వృధాగా వెళుతున్న నీరు అటువైపు ఉన్న రహదారికి వెళ్లలేక బురదమయంగా మారిందని అటు వెళ్లాలంటే అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని ఈ విషయాన్ని పి సి డబ్ల్యూ న్యూస్ దృష్టికి తీసుకువచ్చారు గ్రామస్తులు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఫతేపూర్ కార్యదర్శి సుధాకర్ గ్రామలోనికి వచ్చే మిషన్ భగీరథ పైప్ లైన్ ఆ ప్రాంతంలో గేటు వాల్వ్ ఉన్నదని గ్రామస్తులకు తెలియకపోవడంతోపోవడంతో వృధాగా వెళుతున్న నీరు అనుకుని వారు చెప్పడం జరిగిందని అన్నారుఆ గ్రామ కార్యదర్శి సుధాకర్. పైప్ లైన్ లో ఉన్న నీరు గాలి రూపంలో బయటకు వెళ్లేందుకుగాను గేటు వాల్ దగ్గర నీరు ఎప్పటికీ అలానే వెళ్తుందని వివరించారు. దానిని మూసివేస్తే మోటర్లు కాలిపోయే అవకాశం ఉందని అన్నారు.

# మీసేవ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబోయిన అనిల్ కుమార్

- కార్యదర్శిగా నరేష్ , కోశాధికారిగా పెనుగొండ నాగేందర్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మీసేవ యూనియన్ సభ్యుల ఎన్నికను మహబూబాబాద్ లోని అనంతాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నేడు మీసేవ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి ,పిన్ని రాము ఆధ్వర్యంలో మీ సేవా యునియన్ ఎన్నికను నిర్వహించగా జిల్లా అధ్యక్షుడిగా దేశబోయిన అనిల్ కుమార్, కార్యదర్శి గా నరేష్, కోశాధికారిగా పెనుగొండ నాగేందర్ నూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేశ బోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా చరిత్రలో తొలిసారిగా 100కు పైగా మీసేవ సెంటర్ల సభ్యులందరం కలిసికట్టుగా భవిష్యత్తులో ప్రజలకు అందించ వలసిన సేవలపై, మా యొక్క సమస్యలపై మీసేవ యూనియన్ ద్వారా పరిష్కరించు కునేందుకు, నూతన యూనియన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కలిసికట్టుగా ఒకరి కొకరు సహకరించు కుంటూ ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులను యూనియన్ ద్వారా ప్రజలకు తెలియ పరుస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం యూనియన్ సభ్యుల ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞమహోత్సవ కార్యక్రమానికి హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**మల్కాజ్గిరి,22పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి):** విశ్వకర్మలు సాహసానికి మారుపేరు. బ్రహ్మాండమైన ఆత్మగౌరవ భవనం ఉప్పల్లో నిర్మించుకుంటున్నాము. మన సంప్రదాయాలు, వృత్తి నైపుణ్యం కొనసాగిద్దాం..హైదరాబాద్ కి ఎవరువచ్చినా ఇదొక అడ్డాగా ఉండాలి. మానవుడికి అవసరం అయిన అన్నీ కలిపించిన వాడు విశ్వకర్మ. కూడు గుడ్డ నీడ అందించారు. వ్యవసాయానికి అవసరం అయిన పనిముట్లు అన్నీ తయారుచేసిన వారు విశ్వకర్మలు. ఇళ్ళు కట్టించి నీడ నిచ్చారు. మగ్గాని తయారు చేసి గుడ్డ నేయడానికి ఉపయోగపడ్డవారు. కానీ ఆధునిక యంత్రాల వల్ల ఉపాధిని కోల్పోయి.ఆత్మహత్యలు చేసుకొనే స్థాయికి వెళ్ళిపోయారు. బాధలో ఉండి దుఃఖాన్ని అనుభవిస్తున్న వారిని గుర్తించి వారికి అండగా ఉండే ప్రయత్నం చేద్దాం. ఈ కేంద్రం అందుకోసం పనిచేయాలి. ఈ కులంలో బాగా ఎదిగిన వారు మిగతావారికి సాయం అందించాలి.ఉప్పల్ భగాయత్ ఉండే కేంద్రం అందరికీ భరోసా కలిపించే వేదిక కావాలి. నా సంపూర్ణ సహకారం మీకు ఉంటుంది. మీ బిడ్డగా ఉంటా. హుజురాబాద్ ఎన్నికల్లో, మల్కాజిగిరి ఎన్నికల్లో మీరందరూ నాకు మద్దతు ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో వెంకటచారి, రవి ప్రశాంత్, రామకృష్ణ, సూర్యప్రకాశ్ చారి, మదన్ మోహన్, కృష్ణమా చారి, రాఘవ చారి, లక్ష్మాచారి, గణేష్ చారి, వేణుగోపాల్, సతీష్, జంగాచారి.



# ఉద్యోగ అవకాశం కల్పించాలని ఎల్ఎండి ముంపు బాధితుల వినతి



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని లోయర్ మానేరు డ్యాం ముంపు గ్రామాల బాధితులు ఆదివారం కాంగ్రెస్ నగర నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్ ని కలిసి తమకు జీవో 98 ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఇప్పటి వరకు ముంపు బాధిత కుటుంబాలకు ఇరిగేషన్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, తమకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# గన్నేరువరం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం గ్రామంలో ఊరి చెరువు వద్ద బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెల జగన్మోహన్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గన్నేరువరం చెరువు కట్టను సుందరీకరించి, నడక మార్గం ఏర్పాటు చేసి, బతుకమ్మ ఘాటును నిర్మించి, మినీ ట్యాంక్ బండ్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కాంతాల అంజిరెడ్డి మాట్లాడుతూ గన్నేరువరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లెల జగన్ మోహన్, కాంతాల అంజిరెడ్డి, కొట్టె భూమయ్య, గొల్లపల్లి రవి కొట్టె నర్సయ్య పుల్లెల రాము, బొడ్డు రాకేష్, దొగ్గలి రాజు, కయ్యం శ్రీకాంత్, కొలుపుల అనిల్,మంగలారపు కృష్ణకాంత్, బొమ్మ శ్రీను, మంగలారపు సాయి, సందనవేణి ఐలయ్య, బోయిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కోటి రూపాయల విరాళం...



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి గీతం యూనివర్సిటీ 1కోటి రూపాయల విరాళం అందించింది. గీతం యూనివర్సిటీ ప్రెసిడెంట్, ఎంపీ భరత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి చెక్కు అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

# గణనాధుని ఆశీస్సులు అందుకున్న ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్



**మల్కాజ్గిరి,22(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మౌలాలి 138 డివిజన్ లోని భరత్ నగర్, గాంధీ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో .కలిసి గణపతి విగ్రహాలను దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్న తెలంగాణా రాష్ట్ర యం బీ సీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ నందికంటి శ్రీధర్.



# వాన్ విక్ మెరుపు సెంచరీ.. రైనా టీమ్‌పై ధవన్ జట్టు ఘన విజయం




లెజెండ్స్ లీగ్ క్రికెట్ 2024 ఎడిషన్‌లో తొలి సెంచరీ నమోదైంది. తౌయమ్ హైదరాబాద్‌తో ఇవాళ (సెప్టెంబర్ 23) జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ గ్రేట్స్ ఓపెనర్ మోర్నీ వాన్ విక్ మెరుపు శతకం సాధించాడు.వాన్ విక్ 69 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 115 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా సురేశ్ రైనా సారథ్యం వహిస్తున్న తౌయమ్ హైదరాబాద్‌పై శిఖర్ ధవన్ జట్టు గుజరాత్ గ్రేట్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. 27 బంతుల్లో 44 పరుగులు చేసిన సురేశ్ రైనా టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పీటర్ ట్రెగో 36 (నాటౌట్), గుర్కీరత్ సింగ్ 26, వాల్టన్ 17, క్లార్క్ 15, వర్కర్ 13 పరుగులు చేశారు. షాన్ మార్ష్ (1), స్టువర్ట్ బిన్ని (7) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. గుజరాత్ బౌలర్లలో ప్లంకెట్, మనన్ శర్మ, ప్రసన్న తలో రెండు వికెట్లు తీయగా.. గాబ్రియెల్ ఓ వికెట్ పడగొట్టాడు.అనంతరం 173 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన గుజరాత్.. వాన్ విక్ మెరుపు సెంచరీతో చెలరేగడంతో 19.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. వాన్ విక్ ఒంటిరి పోరాటం? చేయగా.. శిఖర్ ధవన్ (21), లెండిల్ సిమన్స్ (20), యశ్‌పాల్ శర్మ (13 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. హైదరాబాద్ బౌలర్లలో ఇసురు ఉడాన, గుర్కీరత్ మాన్ తలో వికెట్ పడగొట్టారు.



## 'మమ్మల్ని చంపేస్తారు'.. టెన్నిస్ క్యాలెండర్‌పై అల్కారాజ్ అసహనం

టెన్నిస్ సంచలనం కార్లోస్ అల్కారాజ్ అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యపై మండిపడ్డాడు. ఆటగాళ్లకు కాసింత కూడా తీరిక లేకుండా చేయడంపై స్పెయిన్ స్టార్ ఆందోళన వ్యక్తం చేశాడు.బిజీ షెడ్యూల్ కారణంగా చాలామంది గాయపడుతున్నారని , అదేమీ టెన్నిస్ సమాఖ్యకు పట్టదని అతడు అన్నాడు. అంతేకాదు టెన్నిస్ క్యాలెండర్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఇదే విధంగా కొనసాగితే ఏదో రోజు ఏటీపీ నిర్వాహకులు తమను చంపేస్తారని అల్కరాజ్ ఆక్రోశించాడు.టెన్నిస్‌లో షెడ్యూల్ చాలా టైట్‌గా ఉంటోంది. రాబోయే కొన్ని ఏండ్లలో వాళ్లు తప్పనిసరి టోర్నమెంట్‌లు నిర్వహించే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే.. ఏదో రకంగా ఏటీపీ అధికారులు మమ్మల్ని చంపేస్తారు. ఇప్పటికే చాలామంది ఆటగాళ్లు గాయపడ్డారు. ఇకపై కూడా బిజీ షెడ్యూల్ ఉంటే.. మంచి ఆటగాళ్లు ఆటకు గుడ్ బై చెప్పేసి ప్రమాదం ఉంది అని 21 ఏండ్ల అల్కరాజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. టెన్నిస్ ప్లేయర్లకు కాసింత కూడా తీరిక లేకపోవడం దారుణమని అతడు తెలిపాడు.తనకు కుటుంబం, స్నేహితులతో కలిసి సరదాగా గడపాలనే కోరిక ఉంటుందని, కానీ.. ఏటీపీ షెడ్యూల్ కారణంగా అవేమీ సాధ్యపడడం లేదని అల్కరాజ్ వాపోయాడు. 19 ఏండ్లకే టెన్నిస్‌లో ప్రకంపనలు సృష్టించిన ఈ స్పెయిన్ కుర్రాడు ఇప్పటికే 4 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించి కాబోయే టెన్నిస్ లెజెండ్ నేను అని ప్రపంచానికి మరోసారి చాటాడు. ఈమధ్యే యూఎస్ ఓపెన్‌లో కంగుతిన్న అల్కరాజ్.. ప్రస్తుతం లావెర్ కప్‌లో ఆడుతున్నాడు.

## టీమిండియాలోనే అతను అత్యుత్తమ కోచ్: అశ్విన్

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌పై రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియాలోనే అతను సూపర్ స్టార్ కోచ్ అని కొనియాడాడు. దిలీప్ కారణంగానే టీమిండియా స్లిప్ ఫీల్డింగ్ మెరుగైందని అభిప్రాయపడ్డాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది.చెన్నై వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో రోహిత్ సేన 280 పరుగులు భారీ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో అశ్విన్ ఆల్‌రౌండ్ షోతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో సెంచరీ చేసిన అశ్విన్.. బౌలింగ్‌లో 6 వికెట్లు తీసాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన అశ్విన్.. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ పనితీరును ప్రశంసించాడు.'ఫీల్డింగ్ గురించి మాట్లాడితే.. ముందుగా మనం దిలీప్ సర్ గురించి మాట్లాడుకోవాలి. మా ఫీల్డింగ్ గురించి మేం గూగుల్‌లో సెర్చ్ చేశాం. అతను పూర్తిగా ఇంటర్నెట్ పర్సనాలిటీగా మారాడు. ఇది చాలా అన్యాయం. అతను ఇంటర్నెట్ పర్సనాలిటీ కాదు. దిలీప్ మా సెలెబ్రిటీ ఫీల్డింగ్ కోచ్. ఓ సూపర్ స్టార్.కొన్నేళ్ల క్రితం మాకు స్లిప్ క్యాచింగ్ ఓ సవాల్‌గా ఉండేది.గతేడాదిగా యశస్వి జైస్వాల్ స్లిప్ క్యాచ్‌ల విషయంలో చాలా మెరుగయ్యాడు. సౌతాఫ్రికా సిరీస్ నుంచి అతను అద్భుతమైన క్యాచ్‌లు తీసుకుంటున్నాడు. తాజా మ్యాచ్‌లోనూ సెకండ్ స్లిప్‌లో అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. సెకండ్ స్లిప్‌లో కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫీల్డర్. రాహుల్‌ను రిప్లేస్ చేసే సత్తా జైస్వాల్‌కు ఉంది.స్లిప్ క్యాచ్‌ల విషయంలో ఈ ఇద్దరూ చాలా కష్టపడ్డారు. క్లోజింగ్ క్యాచింగ్, షార్ట్ లెగ్ క్యాచ్‌లు అందుకోవడం చాలా కష్టం. ఈ ప్లేస్‌లో ఫీల్డింగ్ చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపరు. కానీ జైస్వాల్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నాడు. అద్భుతమైన క్యాచ్‌లు అందుకుంటున్నాడు. భారత ఫీల్డర్ క్యాచ్‌లు మెరుగ్వడానికి ప్రధాన కారణం దిలీప్ సరే'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.రాహల్ ద్రవిడ్ హెడ్ కోచ్ ఉన్న సమయంలో ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన టీ దిలీప్.. భారత ఫీల్డింగ్ ప్రమాణాలను పెంచాడు. మెగా టోర్నీల సందర్భంగా బెస్ట్ క్యాచ్‌లకు మెడల్స్ అందజేసే కార్యక్రమం చేపట్టి ఆటగాళ్లను ఉత్సాహపరిచాడు. ఫీల్డింగ్ కోచ్‌గా అతను చేసిన హార్డ్ వర్క్ టీమిండియా.. టీ20 ప్రపంచకప్ 2024 అందుకునేలా చేసింది.సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్‌పై అసాధారణ క్యాచ్ అందుకొని భారత విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. దాంతోనే గౌతమ్ గంభీర్ కూడా టీ దిలీప్‌నే ఫీల్డింగ్ కోచ్‌గా కొనసాగిస్తున్నాడు. టీమిండియా వచ్చే నాలుగు నెలల్లో మరో 9 టెస్ట్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌ల్లో స్లిప్ క్యాచ్‌లు కీలకంగా మారనున్నాయి.







## పెళ్లి షాపింగ్ చేసిన కిదాంబి శ్రీకాంత్, శ్రావ్య వర్మ.. పెళ్లి పనులు షురూ..

బ్యాడ్మింటన్ ప్లేయర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కిదాంబి శ్రీకాంత్ కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ స్టార్ ఫ్యాషన్ డిజైనర్ శ్రావ్య వర్మని నిశ్చితార్థం చేసుకొని, ఓ ఫోటో షేర్ చేసి త్వరలోనే వీరు పెళ్లి చేసుకోబోతున్నట్టు ప్రకటించారు.మాజీ వరల్డ్ నెంబర్ 1 బ్యాడ్మింటన్ ప్లేయర్ శ్రీకాంత్.. స్టైలిస్ట్, ఆర్జీవేయి మేనకోడలు శ్రావ్య వర్మని ప్రేమించి పెళ్లి చేసుకోబోతున్నాడు.త్వరలోనే శ్రీకాంత్ – శ్రావ్య పెళ్లి జరగనుంది. తాజాగా వీరి పెళ్లి షాపింగ్ కోసం హైదరాబాద్ లోని గౌరి సిగ్నేచర్స్ ని సందర్శించారు. శ్రీకాంత్ కిదాంబి, శ్రావ్యవర్మ తమ పెళ్ళికి, హల్దీ, మెహందీ, సంగీత్, రిసెప్షన్ ఇలా అన్ని వేడుకలకు తమ ఫ్యామిలిలో అందరికి ఇక్కడే సిగ్నేచర్ స్టూడియో లో వెడ్డింగ్ డిజైన్స్ లో సెలెక్ట్ చేసుకొని మరీ షాపింగ్ చేసుకున్నారు.ఈ షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ సాయి మాట్లాడుతూ.. శ్రీకాంత్ కిదాంబి , శ్రావ్య వర్మలు మా స్టోర్స్ కి రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. సెలబ్రిటీస్ కి మాత్రమే కాకుండా అందరికీ అందుబాటు బడ్జెట్ లలో మా దగ్గర డిజైనర్ దుస్తులు దొరుకుతాయి అని తెలిపారు.

## కాన్పూర్‌లో బంగ్లాతో రెండో టెస్టు.. భారత్ జట్టుపై బీసీసీఐ ప్రకటన

**ఇంటర్నెట్ డెస్క్:** బంగ్లాదేశ్‌పై తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, రెండో టెస్టు కాన్పూర్ వేదికగా సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుంది.ఈ క్రమంలో జట్టుపై బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. రెండో టెస్టులోనూ ఎలాంటి మార్పులు లేకుండా టీమ్‌ఇండియా బరిలోకి దిగుతుందని ట్విటర్ వేదికగా వెల్లడించింది. కాన్పూర్ టెస్టు నుంచి స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇస్తారని తొలుత అంతా భావించారు. ఆ ఊహాగానాలకు బీసీసీఐ తెరదించింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న భారత్.. మూడోసారి ఫైనల్‌కు చేరుకోవడంపై దృష్టి సారించింది. ముందుందు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో కీలక టెస్టు సిరీస్‌ల నేపథ్యంలో స్టార్ క్రికెటర్లను సన్నద్ధం చేసేందుకు బంగ్లాతో టెస్టు సిరీస్‌ను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో గంభీర్, మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.రెండో టెస్టుకు భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్) , జైస్వాల్, గిల్, కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, సిరాజ్, ఆకాశ్ దీప్, బుమ్రా, యశ్ దయాల్



## రసవత్తరంగా సాగుతున్న న్యూజిలాండ్, శ్రీలంక టెస్ట్ మ్యాచ్

న్యూజిలాండ్, శ్రీలంక జట్ల మధ్య గాలే వేదికగా జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ రసవత్తకరంగా సాగుతోంది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలవాలంటే మరో 68 పరుగులు అవసరం కాగా..శ్రీలంక గెలుపుకు కేవలం రెండు వికెట్లు మాత్రమే కావాలి. మరో రోజు ఆట మిగిలి ఉంది. ప్రస్తుతమున్న అవకాశాల ప్రకారం.. శ్రీలంకకే విజయావకాశాలు అధికంగా ఉన్నా.. కివీస్‌ను కూడా విస్మరించడానికి వీలు లేని పరిస్థితి ఉంది.కివీస్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర (91 నాటౌట్) క్రీజ్‌లో పాతుకుపోయి ఉన్నాడు. అజాజ్ పటేల్ (0 నాటౌట్), విలియమ్ ఓరూర్కీ సాయంతో అతను న్యూజిలాండ్‌ను గెలిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. రచిన్‌కు లోయర్ ఆర్డర్‌లో ఏ ఒక్కరి నుంచి సహకారం లభించినా పరిస్థితి ఇంత వరకు వచ్చేది కాదు. బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న గ్లెన్ ఫిలిప్స్ (4), మిచెల్ సాంట్నర్ (2), టిమ్ సౌథీ (2) తక్కువ స్కోర్లకే ఔటై నిరాశపరిచారు.టాపార్డర్‌లో డెవాన్ కాన్వే (4), డారిల్ మిచెల్ (8) సైతం తక్కువ స్కోర్లకే ఔట్ కాగా.. టామ? లాథమ్ (28), కేన్ విలియమ్సన్ (30), టామ్ బ్లండెల్ (30) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య, రమేశ్ మెండిస్ తలో మూడు వికెట్లు పడగొట్టగా.. అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ చెరో వికెట్ దక్కించుకున్నారు.**రాణించిన కరుణరత్నే, చండీమల్, మాథ్యూస్...** అంతకుముందు శ్రీలంక సెకండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌటైంది. కరుణరత్నే (83), చండీమల్ (61), ఏంజెలో మాథ్యూస్ (50) అర్ధ సెంచరీలతో రాణించారు. అజాజ్ పటేల్ ఆరు వికెట్లు తీసి శ్రీలంక ఇన్నింగ్స్‌ను దెబ్బకొట్టాడు. విలియమ్ ఓరూర్కీ 3, సాంట్నర్ ఓ వికెట్ పడగొట్టారు.**లాథమ్, విలియమ్సన్, మిచెల్ ఫిఫ్టీలు,,,** న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ (70), కేన్ విలియమ్సన్ (55), డారిల్ మిచెల్ (57) అర్ధ సెంచరీలతో రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (49 నాటౌట్), రచిన్ రవీంద్ర (39), టామ్ బ్లండెల్ (25) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య 4, రమేశ్ మెండిస్ 3, ధనంజయ డిసిల్వ 2 వికెట్లు పడగొట్టారు. **కమిందు సెంచరీ..** ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌటైంది. కమిందు మెండిస్ (114) సెంచరీ.. కుసాల్ మెండిస్ (50) అర్ధ సెంచరీ చేసి శ్రీలంకకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. కివీస్ బౌలర్లలో విలియమ్ ఓరూర్కీ 5 వికెట్లతో చెలరేగగా.. గ్లెన్ ఫిలిప్స్, అజాజ్ పటేల్ తలో 2, సౌథీ ఓ వికెట్ పడగొట్టారు.ొసాయి సుదర్శన్ పోరాటం వృధా.. దులీప్ ట్రోఫీ 2024 విజేత ఇండియా–ఏ



## మీ కంటే నాకే ఎక్కువ బాధగా ఉంది: 'దేవర' ఈవెంట్ రద్దుపై ఎన్టీఆర్



**ఇంటర్నెట్ డెస్క్:** తాను నటించిన 'దేవర' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దుపై ఎన్టీఆర్ స్పందించారు.ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు."దేవర' ఈవెంట్ రద్దు కావడం చాలా బాధగా ఉంది. ఎప్పుడు అవకాశం వచ్చినా మీతో సమయాన్ని గడపాలని, 'దేవర' సినిమా గురించి, దానికోసం మేం పడిన కష్టం గురించి వివరించాలని ఆసక్తిగా ఎదురుచూశా. కానీ, భద్రతా పరమైన కారణాలతో వేడుక రద్దు చేయాల్సి వచ్చింది. మీకంటే నాకు ఎక్కువగా బాధగా ఉంది. ఫంక్షన్ క్యాన్సిల్ విషయంలో నిర్మాతలు, ఈవెంట్ ఆర్గనైజర్స్‌ను తప్పు పట్టడం సరికాదు. మీ అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటా. ఈరోజు మనం కలవకపోయినా ఈ నెల 27న కలవబోతున్నాం. మీరంతా సినిమాని చూసి కాలర్ ఎగరేస్తారని నమ్మకంగా ఉన్నా. ఆ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. కొరటాల శివ ఎంతో కష్టపడి ఈ సినిమాని తెరకెక్కించారు. అన్నింటికంటే ముఖ్యంగా మీ ఆశీర్వాదం దేవరకు, నాకు చాలా అవసరం. మీరంతా జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి" అని అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

# భార్య ఆరోపణలపై స్పందించిన తమిళ హీరో జయం రవి



తమిళ హీరో జయం రవి ప్రస్తుతం తన కెరీర్‌లో ఫుల్ జోష్‌లో ఉన్నారు. గతేడాది పొన్నియన్ సెల్వన్ 1, 2 చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్నారు. ప్రస్తుతం మూడు చిత్రాలు ఆయన లైనప్?లో ఉన్నాయి.అయితే, వ్యక్తిగత జీవితంలో మాత్రం సవాళ్లను ఎదుర్కొంటున్నారు జయం రవి. భార్య ఆర్తికి విడాకులు ఇస్తున్నట్టు ఆయన ఇటీవలే ప్రకటించారు. అయితే, తనకు చెప్పకుండా ఏకపక్షంగా విడాకులు ఇచ్చారంటూ ఆర్తి ఆరోపించారు.ముందుగా తనకు, కుటుంబ సభ్యులకు చెప్పకుండా విడాకులు ఇస్తున్నట్టు జయం రవి ప్రకటించారని సెప్టెంబర్ 11న ఆర్తి ఆరోపించారు. దీంతో ఈ విషయంపై వివాదం రేగింది. ఆయనపై విమర్శలు వచ్చాయి. దీంతో ఆర్తి చేసిన ఆరోపణలపై జయం రవి ఎట్టకేలకు స్పందించారు. ఈ విషయంపై హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ముందుగా ఆర్తితో పాటు కుటుంబ సభ్యులకు విడాకుల విషయం చెప్పానని, ఆమె చెప్పిన విషయం నిజం కాదని అన్నారు. మరిన్ని విషయాలను పంచుకున్నారు.**అందుకే ప్రకటించా..** తాను ఆర్తితో విడాకులు తీసుకుంటున్నట్టు సెప్టెంబర్ 9న జయం రవి సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. అందుకలా చేశారో ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. "నేను సెప్టెంబర్ 9 కంటే కొన్ని నెలల ముందే ఆర్తికి లీగల్ నోటీసులు పంపా. కానీ ఆమె స్పందించలేదు. దీంతో విడాకులపై బహిరంగంగా ప్రకటించా. అప్పటికే చాలా రూమర్లు వస్తున్నాయి. నా అభిమానులకు నేను జవాబుదారిగా ఉండాలి. మీడియాలో అందరూ మాట్లాడుతుంటే నేను సైలెంట్?గా ఎలా ఉండాలి? అప్పటికే నేను లీగల్ చర్యలు మొదలుపెట్టేశా. ఈ విషయం చెప్పాలని నాకు అనిపించింది" అని జయం రవి అన్నారు.**ఆర్తికి ముందుగా చెప్పలేదా?...** విడాకుల విషయాన్ని తాను ఆర్తితో పాటు రెండు కుటుంబాలకు ముందే చెప్పానని జయం రవి చెప్పారు. ఆర్తి చేసిన ఆరోపణల్లో నిజం లేదని తెలిపారు. "నేను ఆర్తితో ఈ విషయం గురించి స్పష్టంగా మాట్లాడా. తన కుటుంబంతోనూ చెప్పాలని కోరింది. నేను ఆర్తి తండ్రితో మాట్లాడా. అలాంటప్పుడు అలాంటి ఆరోపణలు ఎలా చేస్తారు" అని జయం రవి చెప్పారు. **ఆ విషయాలు చెప్పలేను..** విడాకులు ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందనే విషయాన్ని తాను బహిరంగంగా వివరంగా చెప్పలేనని జయం రవి అన్నారు. కోర్టులే ఆ విషయాన్ని చూసుకుంటాయని అన్నారు. ఓ దశలో తాను భరించలేకపోయానని అన్నారు. అయితే, అందుకు కారణాలను చెప్పలేనని అన్నారు. "నేను కొన్ని నెలల కిందట ఇంటికి నుంచి బయటికి వెళ్లినప్పుడు ఏదీ తీసుకెళ్లలేదు. ఖాళీ చేతులతో బయటికి వచ్చేశా. నేను నా కార్ మాత్రమే తీసుకున్నా. ఇప్పుడు స్థిర నివాసం కూడా లేదు" అని జయం రవి తెలిపారు.**పిల్లలతో మాట్లాడుతున్నా..** తన ఇద్దరు కుమారులు ఆరవ్, అయాన్?కు తాను అందుబాటులోనే ఉన్నానని జయం రవి చెప్పారు. ప్రస్తుతం తాను ముంబై ఉంటున్నానని, చెన్నైకు వచ్చి వెళుతున్నానని తెలిపారు. జూన్?లో తన కుమారుడు ఆరవ్ పుట్టిన రోజును జరిపి, అతడితో సమయం గడిపానని తెలిపారు.తన పెద్ద కుమారుడు ఆరవ్?కు 14 ఏళ్లని, తనకు ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించానని జయం రవి చెప్పారు. అయాన్? వయసు ఎనిమిదేళ్లేనని, ఇదంతా అర్థం చేసుకునేందుకు చాలా చిన్నోడని అన్నారు.




## డ్యాన్స్ మీదున్న ఆసక్తి వల్లే గిన్నీస్ రికార్డ్ : చిరంజీవి

హైదరాబాద్: టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం పొందిన తెలిసిందే. డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా చిరంజీవి అరుదైన రికార్డు నెలకొల్పారు. అందుకు సంబంధించిన ఈవెంట్లో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి (యాక్టర్/డ్యాన్సర్)అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. డ్యాన్స్కు సంబంధించిన ఆసక్తికర విషయాలు అందరితో షేర్ చేసుకున్నారు. నేను ఊహించనిది ఈ ఈవెంట్ ఇంత గ్లామర్గా మెమెరబుల్గా ఉందంటే కారణం నా మిత్రుడు అమీరా?న్. ధన్యవాదాలు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నేనెప్పుడూ ఊహించనిది. గిన్నీస్ బుక్కు మనకు ఏం సంబంధమనే ఆలోచన ఉంటుంది కదా సహజంగా.. నాకలాంటి ఆలోచన ఏం లేదు. అలాంటిది.. ఎదురుచూడనట్వంటి గొప్ప గౌరవం ఇవాళ నా సినీ ప్రస్థానంలో తారసపడినందుకు ఆ భగవంతుడికి.. దానికి కారణభూతులైన నా దర్శకనిర్మాతలు, అభిమానులకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు.నాకు నటన కంటే కూడా డ్యాన్స్ మీదున్న ఆసక్తి ఈ రోజు ఈ అవార్డ్ వచ్చేలా చేసిందా అని నాకనిపిస్తుంటుంది. ఎందుకంటే నేను నటనకు శ్రీకారం చుట్టేకంటే ముందు డ్యాన్స్కు ఓనమాలు దిద్దానేమోననిపిస్తూ ఉంటుంది. నా చిన్నప్పుడు మా చుట్టూన్నవాళ్లను ఎంటర్టైన్ చేయడం కోసం అప్పట్లో ఉండే వివిధ భారతి, రేడియో సిలోన్ (శ్రీలంక రేడియో స్టేషన్ ) కానీ.. వీటిలో వచ్చే తెలుగు పాటలు మాకు ఇన్స్పిరేషన్ అని తెలిపారు. అప్పట్లో ఆర్థికంగా గ్రామ్ఫోన్, టేప్ రికార్డర్ కానీ ఉండే పరిస్థితి లేదు. ఒక్కోసారి రేడియోలో పాటలు ఎప్పుడొస్తాయని అందరూ ఎదురుచూసేవారు. రాగానే శంకర్ బాబును పిలవండి.. డ్యాన్స్ చేస్తాడు.. మనల్ని అలరిస్తాడని వాళ్లంతా ఉత్సాహంగా ఉంటే.. నేను ప్రోత్సాహంగా తీసుకొని డ్యాన్స్ చేస్తుండేవాడినంటూ తన జ్ఞాపకాలను చిరంజీవి గుర్తుచేసుకున్నారు.






## పవన్ కల్యాణ్ 'ఓజీ'.. అది నిజమే: అప్‌డేట్ ఇచ్చిన నిర్మాణ సంస్థ

ఇంటర్నెట్ డెస్క్: పవన్ కల్యాణ్ హీరోగా రూపొందుతున్న చిత్రాల్లో 'ఓజీ' ఒకటి. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఇది.తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్న ఈ మూవీలో కోలీవుడ్ నటుడు శింబు ఓ పాట పాడనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఇప్పుడు దానిపై స్పష్టత వచ్చింది. శింబుతో కలిసి తమన్, సుజీత్ దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ క్లారిటీ ఇచ్చింది. త్వరలోనే పాటను విడుదల చేయనున్నట్లు సమాచారం.గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా 'ఓజీ' తెరకెక్కుతోంది. ప్రియాంకా మోహన్ హీరోయిన్. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్‌గా కనిపించనున్నారు. రాజకీయాల్లో బిజీ అయిన పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు', 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాలు సైతం పూర్తి చేయాల్సి ఉంది. 'హరి హర వీరమల్లు' సినిమా షూటింగ్ ఈ నెల 23న పునః ప్రారంభం కానుంది. అదే రోజు పవన్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు.

## అప్పుడు నా కల నిజం అవుతుంది : కిరణ్ రావ్

హిందీ హిట్ ఫిల్మ్ 'లాపతా లేడీస్' ఆస్కార్ బరిలో నిలిస్తే తన కల నిజమౌతుందని దర్శక-నిర్మాత కిరణ్ రావ్ అన్నారు. నితాన్షి గోయెల్, ప్రతిభ ప్రధాన పాత్రధారులుగా స్పర్శ్ శ్రీవాస్తవ, రవికిషన్ ఇతర కీలక పాత్రల్లో నటించిన హిందీ చిత్రం 'లాపతా లేడీస్'.ఆమిర్ ఖాన్, కిరణ్ రావ్, జ్యోతిదేశ్ పాండే నిర్మించిన ఈ చిత్రం 2024 మార్చిలో విడుదలై, సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది.మహిళా సాధికారత, సమానత్వం వంటి అంశాలతో సాగే ఈ చిత్రం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. "ఆస్కార్‌కు ఈ సినిమాని పంపితే నా కల నిజం అవుతుంది. కానీ ఇందుకు కొన్ని విధి విధానాలు ఉన్నాయి. అయితే ఆస్కార్‌కు పంపే సినిమాలను ఎంపిక చేసేవారు మంచి చిత్రాలను ప్రోత్సహిస్తారనే నమ్మకం ఉంది" అని కిరణ్ రావ్ పేర్కొన్నారు.మరి... భారతదేశం తరఫున అధికారిక ఎంట్రీగా ఆస్కార్ అవార్డ్స్‌లోని ఉత్తమ విదేశీ విభాగంలో 'లాపతా లేడీస్' ఎంపిక అవుతుందా? అసలు ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఫ్ఐ) కమిటీ ఫైనల్‌గా ఆస్కార్ బరికి ఏ భారతీయ చిత్రాన్ని పంపిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ఇక 97వ ఆస్కార్ వేడుక మార్చిలో జరగనుంది.



# జానీ మాస్టర్‌కి పవన్ బెయిల్..

లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న జానీమాస్టర్ ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న సంగతి మనకు తెలిసిందే.14 రోజులు ఆయనను రిమాండ్ కు తరలించారు. అయితే జానీమాస్టర్ నేరం ఒప్పుకున్నట్టు నార్సింగి పోలీసులు తెలియజేశారు.ఈ నేపథ్యంలోనే తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్జానీమాస్టర్ కి బెయిల్ ఇవ్వబోతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తుంది. అయితే ఈ విషయం గురించి తాజాగా సీనియర్ జర్నలిస్టు దాము బాలాజీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్జానీమాస్టర్ కి బెయిల్ ఇప్పించడంలో అస్సలు తప్పు లేదు. ఎందుకంటే అసలు ఈ నేరం ఇంకా రుజువు కాలేదు. అలాగే అల్లు అర్జున్ తన సినిమాలో నటించిన కేశవాకి బెయిల్ ఇప్పించి తన సినిమా షూట్ చేయించుకున్నారు. అంతేకాదు కేశవ ఓ అమ్మాయిని బ్లాక్మెయిల్ చేసిన నేరం రుజువైంది.నేరం రుజువైన వ్యక్తినే అల్లు అర్జున్ బెయిల్ ఇచ్చి బయటికి తీసుకువచ్చి మూవీ షూట్ చేసుకున్నారు.అలాంటిది పవన్ కళ్యాణ్జానీమాస్టర్ కి బెయిల్ ఇప్పించకపోతే ఎలా.. ఒకవేళ జానీమాస్టర్ కి ఆయన సపోర్ట్ గా నిలవకుండా బెయిల్ ఇప్పించకపోతే తప్పు కానీ బెయిల్ ఇప్పిస్తే ఎలాంటి తప్పులేదు.ఎందుకంటే నేరం ఇంకా రుజువు కాలేదు. ఇక ఆ అమ్మాయికి సపోర్ట్ గా నిలిచే వారికి కూడా ఎక్కడో కాస్త తేడా కొడుతుంది.ఎందుకంటే ఆరు సంవత్సరాలుగా సైలెంట్ గా ఉన్న అమ్మాయి ఇప్పుడే ఎందుకు బయటికి వచ్చింది అని చాలామందిలో కొన్ని అనుమానాలు అయితే ఉన్నాయి. ఒకవేళ జానీమాస్టర్ తప్పు చేసినా కూడా బెయిల్ మీద పవన్ కళ్యాణ్ బయటకు తీసుకురావచ్చు. అలాగే రీసెంట్ గా ఎమ్మెల్యే ఆదిమూలం ది వీడియోతో సహా బయటపడ్డప్పటికీ కోర్టు బయట వీరి మేటర్ సెటిల్ అయింది. అలాగే వీరి మధ్య ఉన్న ఇష్యూ ని కూడా కోర్టు బయటే సెటిల్ చేసుకోవచ్చు అంటూ సీనియర్ జర్నలిస్టు దాము బాలాజీ సంచలన కామెంట్స్ చేశారు. మరి జానీమాస్టర్ కి పవన్ కళ్యాణ్ సహాయం చేస్తారా.. బెయిల్ ఇప్పించి బయటికి తీసుకు వస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఇక మరోవైపు జానీమాస్టర్భార్య సుమలత కూడా ఇండస్ట్రీలోని పెద్దలందరికీ అలాగే డాన్సర్ అసోసియేషన్ వాళ్ళందర్నీ కలిసి జానీ మాస్టర్ కేసు గురించి మాట్లాడి ఇండస్ట్రీ పెద్దలందరూ జానీమాస్టర్ కి మద్దతు ఇవ్వాలని కోరబోతున్నట్టు తెలుస్తుంది.మరి చూడాలి జానీమాస్టర్ కథ ఇంకా ఎక్కడి వరకు వెళ్తుందో

